క్లుప్తంగా

బీజేపీ పట్టణ కన్వీనర్‌గా మిర్యాల వెంకటేశం



నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని పద్మనగర్ కాలనీకి చెందిన మిర్యాల వెంకటేశం బీజేపీ నల్లగొండ పట్టణ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ.. పార్టీ ఆదేశాల ప్రకారం పట్టణంలోని 48వార్డుల్లో పార్టీని బలోపేతం చేసి 40వేల సభ్యత్వాల నమోదు లక్ష్యంగా పెట్టుకొని ముందుకెళ్లనున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సంతకాల సేకరణ



సంతకాల సేకరణ చేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : కార్మిక సంక్షేమ పథకాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించొద్దని, సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక పని అడ్డా వద్ద కార్మికులతో సంతకాల సేకరణ చేయించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, దండెంపల్లి సత్తయ్య, సైదాచారి, అద్దంకి నర్సింహ, మల్లయ్య, వెంకన్న, రమేష్, వెంకటేశ్వర్లు, పద్మ, జ్యోతి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

చివరి భూములకు నీరందించాలి

వేములపల్లి(మాడుగులపల్లి) : డీ40 కాల్వ ద్వారా చివరి భూములకు నీరందించేందుకు గాను మండలంలోని అన్ని చెరువులను నింపాలని పలువురు రైతులు గురువారం మాడుగులపల్లి మండలంలోని డీ40 కాల్వలో దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ డీ40 కాల్వ ద్వారా తక్కువ మోతాదులో నీటిని వదులుతుండడంతో మండలంలోని సీత్యాతండా, పుచ్చకాయలగూడెం, బొమ్మకల్ గ్రామాల్లోని చివరి భూములకు నీరందడం లేదని దీంతో తాము వేసుకున్న పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే డీ 40 కాల్వకు నీటి పరిమాణం పెంచి చెరువులను నింపి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి, మధు, గణపతి శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, సతీష్‌రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు వినతి



హైదరాబాద్‌లో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

శాలిగౌరారం : మండలంలోని పంచాయతీరాజ్ రోడ్లను అభివృద్ధికి నిధులు మంజూరుతో పాటు గ్రామపంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ మండల నాయకులు గురువారం మంత్రి సీతక్కను హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పార్టీ మండల నాయకుడు దండ అశోక్‌రెడ్డి, గోదల నరేందర్‌రెడ్డి, చాడ సురేశ్‌రెడ్డి, నోముల జనార్దన్, వడ్లకొండ పరమేశ్, మాదగోని గోపి తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



మొక్కలు నాటుతున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

నల్లగొండ టూటౌన్ : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్‌అహ్మద్ అన్నారు. గురువారం పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్టల్స్, పబ్లిక్ టాయిలెట్స్‌ల్లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం రోడ్ల వెంట పిచ్చిమొక్కలు తొలగించి వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గడ్డం శ్రీనివాస్, నాగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాంపల్లి : మండలంలోని రాందాస్‌తండాకు చెందిన మెగావత్ శంకర్ గురువారం అకాలమరణం చెందాడు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెగావత్ లీలారవినాయక్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మెగావత్ గోపాల్, పాండు, సర్దార్, చిన్న, హీరాహన్మంత్, మహిపాల్ ఉన్నారు.

గ్రామీణ రహదారులకు మోక్షం

- బీటీరోడ్లుగా మారునున్న మట్టిరోడ్లు
- మునుగోడు సబ్ డివిజన్ పరిధిలోని 29రోడ్లకు రూ.58.33కోట్ల నిధులు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



బీటీరోడ్డుగా మారనున్న సింగారం- నేరటోనిగూడెం రోడ్డు

మునుగోడు : గ్రామీణ రహదారులకు త్వరలో మోక్షం కలుగునుంది. ఎంతో కాలంగా తమ గ్రామానికి బీటీరోడ్డు నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న ఆయా గ్రామాల ప్రజల కళ అతి త్వరలో నేరవేరనుంది. దాదాపు 15ఏళ్ల పాటు తమ గ్రామాలకు పక్కా బీటీరోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు అనేకమార్లు అధికారులకు, ఎమ్మెల్యేలకు వినతులు అందించారు. కానీ అప్పటి ప్రభుత్వం 10ఏళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు చేయకుండా తీరా పదవీకాలం ముగిసే సమయానికి పక్కా రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించింది. ఎన్నికలు రెండు నెలల్లో జరుగుతాయనే సమయంలో అప్పటి ఎమ్మెల్యే చేత ఆగమేఘాల మీదా పనులు ప్రారంభించారు. కానీ ఆ పనులు చేసేందుకు టెండర్లు పిలవలేదు. దీంతో మునుగోడు సబ్‌డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో ఏఒక రోడ్డు పనులు ప్రారంభించిన నాధుడు లేకుండాపోయాడు. ఆ పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలు ఉత్సవ విగ్రహాలుగానే మిగిలిపోయాయి. ఈ విషయాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అవసరమైన నిధులు మంజూరు చేయించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ.58.33కోట్లు మంజూరు..

గ్రామీణ ప్రాంతాల నిర్మాణ నిధుల నుంచి మునుగోడు సబ్‌డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో 29రోడ్ల నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.53కోట్ల నిధులు గత ఏడాది జూలైలో మంజూరు చేసింది. అయితే ఆ నిధులతో 55.75కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉండగా ఆ పనులు చేపట్టేందుకు టెండర్ పిలువలేదు. దీంతో మునుగోడు మండలంలోని 12రోడ్లు, చండూరు 9, నాంపల్లి 3, మర్రిగూడ 2రోడ్ల నిర్మాణం కళగానే మిగిలింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వెంటనే ఆ రోడ్ల నిర్మాణానికి తిరిగి అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వాని కోరారు. దీంతో ప్రభుత్వం 26రోడ్లకు అనుమతి ఇచ్చింది. ఇంకా మూడు గ్రామాల రోడ్లకు అనుమతి రావల్సిఉంది. అందులో మునుగోడు మండలంలోని సొనబండ, మర్రిగూడ మండలంలోని నెర్మట నుంచి లెంకలపల్లి, చండూరు మండలంలోని సొప్పరివారిగూడెం నుంచి గుండ్రపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్లకు అనుమతి రాలేదు. అనుమతి వచ్చిన 26రోడ్లకు వెంటనే టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లతో అగ్రిమెంట్ చేసుకొని వెంటనే పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు.

ఎమ్మెల్యే కృషి మరవలేనిది



మా గ్రామానికి బీటీరోడ్డు లేకపోవడంతో ఎంతో కాలంగా రోడ్డు వేయించాలని ప్రజాప్రతినిధులు, అధికారులను వేడుకున్నాం. గత ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయని రోడ్డు వేస్తామని శిలాఫలకం వేసి పనులు ప్రారంభించారు. కానీ బీటీరోడ్డు నిర్మాణం చేపట్టలేదు. ఈ విషయాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తే తిరిగి నిధులు మంజూరు చేయించారు. – జంగిలి నాగరాజు, గుండ్లోరిగూడెం

త్వరలో పనులు ప్రారంభిస్తాం

2023లో సీఆర్ఆర్ (కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ రోడ్స్) నిధుల నుంచి 31పనులకు రూ.58.33లక్షల నిధులు మంజూరయ్యాయి. కాని అప్పుడు పనులు ప్రారంభం కాలేదు. 2024 ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడంతో తిరిగి ప్రభుత్వ అనుమతి కోసం స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదనతో పంపాం. ప్రభుత్వం ప్రస్తుతం 26రోడ్లకు రూ.48.40కోట్లు మంజూరు చేసింది. ఆ పనులకు వెంటనే టెండర్లు పిలిచాం. అతి త్వరలో ఆ నిధులతో 50.75కిలోమీటర్ల మేర బీటీనిర్మాణం చేపడతాం. ఇంకా మూడు పనులకు అనుమతి రావాల్సి ఉంది. – నాగేశ్వర్‌రావు, డీఈ మునుగోడు

స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



గంగమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం : బీఆర్ఎస్ పార్టీ తమ సత్తా చాటేందుకు స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని మాధారంకలాన్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు నోముల పరమేశ్ నాన్నమ్మ గంగమ్మ ఇటీవల మృతి చెందంతో గురువారం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా గంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో మాజీ సర్పంచ్ జేరిపోతుల మంజుల చంద్రమౌళి నివాసంలో మండల ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలపక్షాన నిలబడి పోరాడాల్సిన విధివిధానాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, మండల సీనియర్ నాయకులు కట్ట వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాసులు, జేరిపోతుల చంద్రమౌళి, దుబ్బ వెంకన్న, మామిడి రమేశ్, అంబాల కృష్ణ, చలకాని కొమరయ్య, బాకి వెంకటయ్య, గడ్డం వీరయ్య, కొడిమాల శంకర్, తీగల వెంకన్న, నోముల శ్రీను, చింతల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న నిరుద్యోగ కళాకారుల సంఘం ప్రతినిధులు

నల్లగొండ టౌన్ : ఖమ్మం జిల్లాలోని వరద బాధితులకు సహాయం చేసేందుకు తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో విరాళాలను సేకరించారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని జిల్లాల్లో విరాళాలు సేకరించి వరద బాధితులకు అందజేయనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పందిరి సైదులు తెలిపారు. కార్యక్రమంలో మేదరి కిరణ్‌కుమార్, కోడి రాములు, వనం లింగయ్య, మల్ల యాదయ్య, రెముడాల శ్రీనివాస్, కంచి శ్రీనివాస్, రమేష్, కోడి బీంప్రసాద్, అంజయ్య, వేణు, మధు, లలిత, శ్రీదేవి, కత్తుల విజయ్, పరమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పనిలో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు



ప్రజావేదికలో పాల్గొన్న ఏపీడీ ఇతర అధికారులు

తిప్పర్తి : ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రతి సంవత్సరం చేసిన తప్పులను మళ్లీ చేస్తున్నారని, సమస్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని, పనిలో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని ఏపీడీ నర్సింహారావు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీలో గ్రామాల్లో నాటిన మొక్కలు సంరక్షించకపోవడంతో ఇతర కారణాలచేత చనిపోయినట్లు గుర్తించామన్నారు. వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటుకోవాలన్నారు. మస్టర్ రాయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, వారు నిర్లక్ష్యం వీడాలన్నారు. డిస్ట్రిబ్యూటరీ కాల్వలో పూడిక తీయడంలో మెజర్‌మెంట్‌లు తేడా వచ్చినట్లు తనిఖీ బృందం గుర్తించినట్లు వారి నుంచి రూ.897రికవరీ చేయాలన్నారు. సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలు మళ్లీ సంవత్సరం రాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం ఒకేవిధంగా సమస్యలు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ మహమూద్ గౌరి, జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల్‌రావు, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ గౌతమి, ఎస్ఆర్‌పీ యాదగిరి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీఓ శిరీష, ఈసీ జుల్ఫేకర్, టీఏలు, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ ఉద్యోగుల స్వచ్ఛత ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఎఫ్‌సీఐ ఉద్యోగులు

నల్లగొండ : పట్టణంలోని ఎఫ్‌సీఐ (భారత ఆహార సంస్థ) జిల్లా శాఖ కార్యాలయంలో ఈనెల 17నుంచి అక్టోబర్ 2వతేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సంస్థ ఉద్యోగులు గురువారం స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. రామగిరిలోని జిల్లా కార్యాలయం నుంచి క్లాక్ టవర్ కూడలి వరకు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా సంస్థ ఏజీఎం డా.రాఘవేంద్రసింగ్ మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కలల స్వప్నమైన వికసిత భారత్ సాధనకు స్వచ్ఛ భారతమే ముఖ్య సోపానమన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధికారులు కెఎన్‌కె ప్రసాద్, రఘుపతి, బిల్ల శ్రీనివాసరావు, కెకె షా, జయకుమార్, పట్నాయక్, సుకుమార్, సెక్షన్ ఉద్యోగులు సతీష్‌రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

తీరనున్న డ్రెయినేజీ సమస్య



మునుగోడులో చేపడుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులు

మునుగోడు : మునుగోడు ప్రజలు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న డ్రెయినేజీ సమస్య త్వరలో తీరనుంది. గ్రామంలో సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్ల మధ్యలో మురుగునీరు నిలిచి అనేక ఇబ్బందులు పడేవారు. దీంతో సాక్షి దినపత్రికలో అనేకమార్లు కథనాలు ప్రచురించగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పందించి గ్రామంలో ఎక్కడా మురికినీరు నిల్వకుండా కాల్వల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన నిధులు ఎస్‌డీఎఫ్ నుంచి రూ.25లక్షలు మంజూరు చేయించారు. ఆ నిధులతో ప్రధాన సమస్యగా ఉన్న చండూరు రోడ్డు నుంచి కూరగాయల సంత వరకు 3ఫీట్ల వెడల్పు, 3ఫీట్ల ఎత్తుతో 380మీటర్ల పొడవున డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభించారు. అదేవిధంగా బీసీకాలనీలో గ్రామ పంచాయతీ నిధుల నుంచి పలు కాల్వలకు మరమ్మతులతో పాటు నూతన డ్రెయినేజీల నిర్మాణం ఇప్పటికే పూర్తిచేశారు. దీంతో మునుగోడు పట్టణ ప్రజలకు మురుగునీటి సమస్య తీరనుంది. డ్రెయినేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తడి, పొడి చెత్తపై అవగాహన కలిగి ఉండాలి



అవగాహన సమావేశంలో పాల్గొని ప్లకార్డులను ప్రదర్శిస్తున్న సంఘబంధం సభ్యులు

తిప్పర్తి : మహిళలు తడిచెత్త, పొడిచెత్తపై అవగాహన కలిగి ఉండాలని ఎస్‌బీఎం మోహినొద్దీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సంఘబంధం కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతిఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రం ఉంచుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్మూలన మహిళలతోనే సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో శంకర్‌బాబు, ఏపీఎం శ్రీదేవి, ఎంఎస్ సిబ్బంది, మహిళాసమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మద్యపానం ఆరోగ్యానికి హానికరం



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మునుగోడు : మద్యపానం ఆరోగ్యానికి ఎంతో హానికరమని, మద్యానికి ప్రతిఒక్కరూ దూరంగా ఉండాలని మాజీ ఎంపీపీ పోలగోని సత్యంగౌడ్, మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్ అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో బెల్టు దుకాణాలు మూసివేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకన్నయాదవ్, వెంకన్న, పరమేష్, సురేష్ పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపాలి



నార్కట్‌పల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుధాకర్

కట్టంగూర్ : గ్రామపంచాయతీ ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీల నాయకులు తెలియజేయాలని ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్లు తుది జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 14నుంచి 21వతేదీ వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారని, 28న తుది జాబితా ప్రకటిస్తామన్నారు. గ్రామంలో నివాసం లేనివారు, చనిపోయినవారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు సహకరించాలన్నారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు పెద్ది సుక్కయ్య, పెంజర్ల సైదులు, పబ్బు వెంకన్న, రెడ్డిపల్లి సాగర్, వడ్డె సైదిరెడ్డి, శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

మర్రిగూడ : గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జి.చినమునయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదులు చేయాలన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు దోమల వెంకటయ్య, కాంగ్రెస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ పాక నగేష్, హరీష్, గిరి, విషు ఉన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ ముసాయిదా ఓటరు జాబితాపై పార్టీల నాయకులు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ముసాయిదా ఓటరు జాబితాపై వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, కొరివి శంకర్, వెంపటి శ్రీనివాస్, మల్ల బాలకృష్ణ, నర్సింహ, గణేష్ పాల్గొన్నారు.

చందుపట్లలో బోనాల వేడుక



చందుపట్లలో బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో బోనాల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. భజనలు, డప్పుచప్పుళ్లతో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి గ్రామదేవత ముత్యాలమ్మకు నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ వేడుకలో మాజీ ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీవెంకన్న, మాజీ సర్పంచ్ వెంకటేషం, మాజీ ఎంపీటీసీలు పుట్ట సరితసత్యనారాయణ, గోనె నర్సింహారావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



నార్కట్‌పల్లి : అరెస్టయిన నాయకులు

చిట్యాల : రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మున్సిపల్ వైస్‌చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు అన్నారు. హామీలు అమలు చేయాలని చలో ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ధర్నాకు వెళ్తున్న మండల బీఆర్ఎస్, బీజేపీ నాయకులను మండల పోలీసులు గురువారం తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో కోనేటి ఎల్లయ్య, బొలుగూరి సైదులు, ఆవుల ఆనంద్, ఉప్పలపల్లి నగేష్, జోగు శ్రీకాంత్, ఆగు అశోక్‌యాదవ్, తదితరులు ఉన్నారు.

బీఆఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

తిప్పర్తి : ప్రజాభవన్ ముట్టడికి యత్నించిన బీఆర్ఎస్ మండల నాయకులను గురువారం స్థానిక పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో గుండెబోయిన రామచంద్రు, కొమ్ము గిరి, గుర్రం వెంకట్‌రెడ్డి, గుండెబోయిన నాగరాజు ఉన్నారు.

నార్కట్‌పల్లి : రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకపోవడంతో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చలో ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులు ఆ పార్టీ నాయకులను ముట్టడికి వెళ్లకుండా గురువారం తెల్లవారుజామున ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తరలించి విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, బీజేపీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్, గణేష్ తదితరులు ఉన్నారు.

'ఉపాధి' పనులపై మేట్లకు శిక్షణ



మాట్లాడుతున్న ఏపీఓ వనం శ్రీలత

చిట్యాల : గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలు ఉపాధిహామీ పనులకు హాజరయ్యేలా చూడాలని ఏపీఓ వనం శ్రీలత పేర్కొన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మేట్లకు ఉరుమడ్ల గ్రామంలో ఉపాధి పనులపై ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై కొలతల ప్రకారం పని చేయించడం కోసం మేట్లకు అవగాహన కల్పించారు. కూలీలకు పనిప్రాంతాల్లో తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిద్ది వీరసోమయ్య, కల్లూరి వినోద్‌కుమార్, ఝాన్సీ, సునీత, బ్రహ్మచారి, రాధ, రమేష్ ఉన్నారు.

బీజేపీతోనే దేశం అభివృద్ధి

నాంపల్లి : బీజేపీ ప్రభుత్వంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దాచపల్లి నర్సింహ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలలో ప్రతి బూత్‌లో 200వరకు సభ్యత్వాలను నమోదు చేయాలని సూచించారు. మోదీ ప్రవేశపెట్టిన పథకాలతో కేంద్రంలో బీజేపీ 3సార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో పోగుల వెంకట్‌రెడ్డి, మంటిపల్లి శ్రీశైలం, నాంపల్లి సతీష్, కాంతారెడ్డి, కర్నాటి సాంబయ్య, శ్రీధర్‌రెడ్డి, కుశలయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దాచపల్లి నర్సింహ్మా

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ క్రైమ్ నేరాలపై డీఎస్పీ శివరాంరెడ్డి, ఎస్ఐ సైదాబాబు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలను వినియోగించి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్ క్రైమ్స్‌పై జరిగే నేరాలను, ఎలాంటి అనాథరైజ్డ్ లింకులను ఓపెన్ చేయొద్దని, మీఫోన్‌కు వచ్చే ఓటీపీలు ఎవరికి పంపొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో చైతన్యం కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నరసింహారావు, మధు, హెచ్‌ఓడీలు వెంకటేశ్వర్లు, అంజయ్య, నీరజ, వనిత, సిబ్బంది పాల్గొన్నారు.

అసిస్టెంట్ లైన్‌మన్ సస్పెన్షన్

నార్కట్‌పల్లి : మండల పరిధిలో నార్కట్‌పల్లి – 1 అసిస్టెంట్ విద్యుత్ లైన్‌మన్‌గా పనిచేస్తున్న బుర్రి లింగస్వామి కొన్ని రోజుల క్రితం సస్పెండ్ అయ్యారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. లింగస్వామి విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజల నుంచి బిల్ డబ్బులు తీసుకోని సక్రమంగా చెల్లించకపోవడంతో పీఆర్ రెండు రావడంతో డీఈ వెంకటేశ్వర్లు పర్యవేక్షణ చేసి మెమో అందజేసి సస్పెండ్ చేసినట్లు ఏఈ చంద్రశేఖర్ గురువారం తెలిపారు.

ఫకీర్ మృతికి సంతాపం

కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామానికి చెందిన ముస్లిం మతపెద్ద సయ్యద్ ఫకీర్(90) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఈ మేరకు మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్‌యాదవ్ ఫకీర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి వెంట మాజీ సర్పంచ్ బడుగుల కవితనరేందర్, నాయకులు చిమట వెంకన్న, కోట శ్రీనివాస్, బడుగుల నాగేశ్వరావు, బెంజారపు శ్రీరాములు, సయ్యద్ కరీం, మాదాసు అంజయ్య, నాగరాజు, రవి, బాల, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

జమిలి ఎన్నికల నిర్ణయం హర్షణీయం

నాంపల్లి : దేశంలో జమిలి ఎన్నికలపై కేంద్రం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు జరగడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉంటుందన్నారు. ఆయన వెంట మహేష్, నాని, శంకర్, తదితరులున్నారు.

కోర్టు తీర్పును అమలు చేయాలి

మునుగోడు : బీసీ కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలుచేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని పలువురు బీసీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా నల్లగొండలోని ఆయన నివాసంలో గురువారం వారు వినతిపత్రం అందజేశారు. బీసీలకు కనీసం 44శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనగాం వెంకటేష్‌గౌడ్, నాయకులు ఆనంగటి కృష్ణ, నకరకంటి లింగస్వామి, అలిశెట్టి యాలాద్రి ఉన్నారు.